ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 10 నవంబరు , 2026 | పేజీలు : 5

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నల్లగొండ బాలికల జట్టుకు ప్రథమ బహుమతి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పీఎం శ్రీ పాఠశాలల తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలు హైదరాబాద్‌లోని పోలీసు అకాడమీలో జరిగాయి.అందులో 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో నల్లగొండ జిల్లా బాలికల జట్టు ప్రథమ బహుమతి సాధించింది.అలాగే మార్చ్ ఫాస్ట్ విభాగంలో కూడా ప్రథమ బహుమతి సాధించింది. అందుకు గాను క్రీడాకారులను,శిక్షకులు,నిర్వాహకులను, పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శిని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ అభినందించారు.

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో కారుణ్య ఉద్యోగం

రూ.13 లక్షలకు బేరం..
14 మంది అరెస్ట్
మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పాత్రపై పోలీసుల దర్యాప్తు..
రూ.5 లక్షల నగదు,కంప్యూటర్, ప్రింటర్,12 సెల్‌ఫోన్లు స్వాధీనం: నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్



ప్రజాపక్షం/నల్లగొండ : ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనంతరం మరణించినప్పటికీ, విధుల్లో ఉండగానే మరణించినట్లు నకిలీ రికార్డులు సృష్టించి,ఆయన కుమారుడికి కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిన మోసపూరిత వ్యవహారాన్ని నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు.ఈ వ్యవహారంలో కుటుంబ సభ్యులు,బంధువులతో పాటు మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 14 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ఆధార్ చిరునామా మార్పు..

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం

మృతుడి బంధువులైన చామకూరి రాజశేఖర్, చామకూరి రవీందర్ సమన్వయంతో నల్లగొండలోని మీ సేవా కేంద్ర నిర్వాహకుడు పనస చంద్రశేఖర్ అలియాస్ చందు ద్వారా మృతుడి ఆధార్ కార్డులో చిరునామాను మార్చినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రక్రియలో మృతుడి మేనల్లుడు,టీజీఎస్పీలో ఉద్యోగిగా పనిచేస్తున్న కట్ల సతీష్‌ను సాక్షిగా సంతకం చేయించడంతో పాటు,కుట్రకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయకుండా మరికొందరితో కూడా దరఖాస్తు పత్రాలపై సంతకాలు చేయించినట్లు పోలీసులు పేర్కొన్నారు.మున్సిపల్ శాఖలో వార్డు ఆఫీసర్‌గా పనిచేస్తున్న శివ జనార్ధన్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి,మీసేవా నిర్వాహకుడు చందు తదితరులు నిబంధనలకు విరుద్ధంగా నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం పొందేందుకు సహకరించినట్లు దర్యాప్తులో గుర్తించారు.అనంతరం డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గింకల రాకేష్, జూనియర్ అసిస్టెంట్ తుంగతుర్తి మోహన్ కృష్ణ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహబూబ్ అలీ,ఆఫీస్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి జితేందర్ రెడ్డి, సీసీ పోలె రంజిత్ కుమార్, శాలిగౌరారం పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ కంచర్ల జగన్నాధ రెడ్డి తదితరులు తప్పుడు విచారణ నివేదికలు రూపొందించి సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది.

మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదుతో కేసు నమోదు

నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల04న నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ కింద కేసు నమోదు చేశారు. తొలుత వన్‌టౌన్ ఎస్ఐ జి.ముత్తయ్య దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసులో చామకూరి వసంత,చామకూరి రాజు,కంచర్ల జగన్నాధ రెడ్డి,రాచకొండ వెంకటేశ్వర్లు అలియాస్ వెంకట్ గౌడ్,డాక్టర్ ఆకుల కృష్ణ సూర్య శిల్ప,పనస చంద్రశేఖర్ అలియాస్ చందు,కట్ల సతీష్, ముక్కముయిల శివ జనార్ధన్, ఎన్.ప్రదీప్ రెడ్డి,పోలె రంజిత్ కుమార్, నాగిరెడ్డి జితేందర్ రెడ్డి,మహబూబ్ అలీ,గింకల రాకేష్ యాదవ్, తుంగతుర్తి మోహన్ కృష్ణలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.చామకూరి రాజశేఖర్, చామకూరి రవీందర్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. వారి కోసం గాలింపు చేపట్టినట్లు తెలిపారు.

యాదగిరిగుట్టలో కార్తీక మాస వేడుకలకు సర్వం సిద్ధం!

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: పవిత్ర కార్తీక మాసం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం, తేదీ 10.11. 2026 నుండి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేపట్టింది.ఈ క్షేత్రం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలకు ఎంతగానో ప్రసిద్ధి చెంది ఉండటంతో, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి ఏర్పాట్లపై దేవస్థాన ఈఓజె. భవాని శంకర్ నేరుగా పరిశీలన జరిపారు. వ్రత మండపంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా క్యూలైన్ల నిర్వహణ, వసతి సౌకర్యాలు , వ్రతాల సజావు నిర్వహణపై గతంలో జరిగిన సమీక్ష సమావేశాల ఆదేశాల అమలు తీరును ఈఓ పరిశీలించారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రతాలు నిర్వహించుకునేలా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేలా సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు.

హలో యువత... ఎటువైపు నీ భవిత

ప్రజాపక్షం/రామన్నపేట: డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ వంటి వ్యసనాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించి సన్మార్గంలో పయనించాలని ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు యువతకు పిలుపునిచ్చారు. మునిపంపుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ వారి సహకారంతో 'హలో యువత.. ఎటువైపు నీ భవిత!'అనే నినాదంతో గ్రామ యువతకు డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ తదితర వ్యసనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొట్టే ఏడుకొండలు మాట్లాడుతూ యువత దేశానికి,సమాజానికి భవిష్యత్తు ఆశాకిరణాలని, అలాంటి యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను అంధకారం చేసుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై అరుణ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, విఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ రాంరెడ్డి, సామాజిక కార్యకర్త నీలం శేఖర్, ఉపాధ్యాయులు కుక్కడపు రమేష్,పాలకపర్గం సభ్యులు యాదాసు లక్ష్మణ్,మేకల రాములు, కునూరు లక్ష్మమ్మ, గంటెపాక శ్రీను, మేకల జలేందర్ మాజీ యంపిటిసి గాదె పారిజాత, బూడిద మారయ్య పాల్గొన్నారు.



బత్తాయి రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాడిన వ్యక్తి విద్యాసాగర్ రెడ్డి

సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి



ప్రజాపక్షం/నల్లగొండ : బత్తాయి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి చిలుక విద్యాసాగర్ రెడ్డి అని సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు.సోమవారం నల్లగొండలోని జులకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఇస్కఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, బత్తాయి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిలుక విద్యాసాగర్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా సంతాప సభ నిర్వహించారు.ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి,కస్తాల సర్పంచ్ లెదన్న సత్యం అధ్యక్ష తన జరిగిన ఈ సభలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం,బత్తాయి మార్కెట్ ఏర్పాటు కోసం విద్యాసాగర్ రెడ్డి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు. రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజాలంతో ప్రభావితమై ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించిన వ్యక్తి విద్యాసాగర్ రెడ్డి అని అన్నారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన నిరంతరం పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహా రెడ్డి,సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని రత్నాకర్ రావు,ప్రముఖ పత్రిక సంపాదకుడు కట్ట శేఖర్ రెడ్డి, శాంతి సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీఎల్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. శ్రవణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లపు కోటిరెడ్డి, ప్రముఖ విద్యావేత్త గుండెబోయిన లింగయ్య యాదవ్,ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,బోధనపు సుధాకర్ రెడ్డి,మునగాల అంజిరెడ్డి, శాంతి సంఘం జిల్లా నాయకులు కట్ట వెంకటరెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్,విద్యాసాగర్ రెడ్డి కుటుంబ సభ్యులు,బంధువులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాఫిర్యాదులపై పోలీసులు వేగంగా స్పందించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; ప్రజాఫిర్యాదులపై పోలీసులు వేగంగా స్పందించాలని జిల్లా ఎస్పి కె. నరసింహ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నందు బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం అధికారులతో మాట్లాడారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి భరోసా కల్పించాలన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరువర్గాలు పెద్దల సమక్షంలో సామరస్య పూర్వకంగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/కోదాడ: ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రోత్సాహంతో 30వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నవంబర్ 10న మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కోదాడలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో ఉన్న క్రాంతిస్కూల్ వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి, శుక్లాలు, కంటిపై కండ పెరుగుదల తదితర సమస్యలను గుర్తించి అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు, వైద్యసేవలు అందిస్తారని పేర్కొన్నారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జీరాక్స్ తీసుకరావాలని కోరారు. వివరాలకు చలిగంటి ప్రసాద్ 90326 69015, స్టాలిన్ 63015 90525 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎఐకెఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/నకిరేకల్: రైతులు,వ్యవసాయ కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గమని రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. నల్లగొండలో ఈనెల 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న 36వ ఏఐకేఎస్ అఖిలభారత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు నకిరేకల్ పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి,పట్టణ కేంద్రంలో ఆ సంఘం జెండాను సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ దోరపల్లి ఎల్లయ్య ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఒంటపాక వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షురాలు గింజల లక్ష్మి,నాయకులు వెంకట రంగారెడ్డి,కొప్పుల అంజయ్య,లెగిశెట్టి శ్రీను, వంటపాక కృష్ణ,బండమీద ఎల్లయ్య,పాలడుగు పరమేష్,భిక్షవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గాన్ని తక్షణమే జిల్లాగా ప్రకటించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి కన్వీనర్, ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్ డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డికి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణకు జిల్లా సాధన సమితి నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో అనేక రకాల పరిశ్రమలు, సిమెంట్ కర్మాగారాలు, అపారమైన సహజ సంపద, సహజ వనరులు, అనేక ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన రైస్ మిల్లులు ఉన్నాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అతి దగ్గరలో ఉండి అన్ని అర్హతలు కలిగిన మిర్యాలగూడ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించకుండా గత పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ మోసం చేశారని మండిపడ్డారు. అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న మిర్యాలగూడను వదిలి సూర్యాపేటను జిల్లాగా మార్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ టౌన్ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, జిల్లా సాధన సమితి కన్వీనర్ వజ్జగిరి అంజయ్య, వైహెచ్‌పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబల్లి దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ఎస్టీ నాయకుడు కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే ఏకైక లక్ష్యం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే ఏకైక లక్ష్యంగా కృషి చేయాలని సామాజిక వేత్త జాడి రాజు, ఎంసీపీఐ యు రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు తమ్మడబోయిన అర్జున్ పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే భవనంలో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమగ్ర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నూతన జిల్లా ఏర్పాటుకు కావాల్సిన అన్ని రకాల భౌగోళిక, ఆర్థిక అర్హతలు, అవకాశాలు మిర్యాలగూడ ప్రాంతానికి పుష్కలంగా ఉన్నప్పటికీ, గత పాలకులు రాజకీయ దురుద్దేశంతో చిన్న నియోజకవర్గాలను జిల్లాలుగా మార్చి మిర్యాలగూడపై తీవ్ర వివక్ష చూపించారని మండిపడ్డారు.ప్రస్తుత రాష్ట్రంలో ప్రభుత్వం మరో కొత్త జిల్లాను ఏర్పాటు చేసేందుకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అడ్వకేట్ సత్యనారాయణ, రాపోలు పరమేష్, దాసరాజు జయరాజు, మాలోతు దశరథ నాయక్, ఈశ్వరచారి, అంజిబాబు, భాస్కర్, సైదులు, రాజు, వెంకటనర్సయ్య, శంకర్, అంజయ్య, నాగేందర్ పాల్గొన్నారు.



శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: పట్టణంలోని వేంచేసిన శ్రీశ్రీశ్రీ పార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజ మహోత్సవాలను ఆలయ అభివృద్ధి కమిటి ఏర్పాట్లు చేసింది. స్వస్తిశ్రీ చంద్రమాన నీ పరాభవ నామ సంవత్సర కార్తీక శుద్ధ పాడ్యమి నవంబర్ 10వ తేదీ మంగళవారం నుంచి కార్తీక బహుళ అమావాస్య డిసెంబర్ 8వ తేదీ మంగళవారం వరకు నెలరోజుల పాటు ఈ పూజ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. శ్రీ రెంటాల శ్రీనివాసశర్మ, శ్రీదేవులపల్లి సుబ్రమణ్య శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజ మహోత్సవాలు నిర్వహించనున్నారు.

కార్తీకమాస ప్రత్యేక పూజ కార్యక్రమాల వివరాలు

నేడు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, బుత్విగ్వరణం, దీక్షాధారణ, పంచగవ్యప్రశన, మహా న్యాసపూర్వక రుద్రాభిషేకాలు జరుగుతాయి. నవంబర్ 13న నాగుల చవితి ప్రత్యేక పూజలు చేస్తారు. నవంబర్ 18వన ఏకాదశ రుద్రాభిషేకం, నవంబర్ 20న కోటి దీపోత్సవం, నవంబర్ 23న కార్తీక సోమవారం, 24న కార్తీకపౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం వంటి ముహూర్తం కార్యకర్తలు చేయనున్నటుల తెలిపారు. 27న మహిళ భక్తులకే లక్ష కుంకుమార్చన, 30న ఏకాదశ రుద్రాభిషేకం, డిసెంబర్ 4న సాయంత్రం మహాలింగార్చన, 7న లక్ష బిల్వార్చన, మహాలింగార్చన, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం , డిసెంబర్ 9న శాంతి కళ్యాణం, 10న రాత్రి ఏడుగంటలకు పవళింపు సేవ, 15న శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది.



లబ్ధిదారులందరికీ డబుల్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టణ నాయకులు సాధినేని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడ పట్టణం 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేదలకు గత శుక్ర వారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీలో ఇండ్లు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే ఇండ్ల పట్టాలు అందించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి, అత్యంత పారదర్శకంగా, వివిధ శాఖల అధికారుల సమక్షంలో లక్కీ డ్రా పద్ధతి ద్వారా అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, 6వ వార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజావాణికి 10 వినతులు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 10 వినతులు అందినట్లు ఆర్డీవో ఎస్.రమణారెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించారు. ఇందులో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి 2, మిర్యాలగూడ తహశీల్దార్ కార్యాలయానికి 3, అడవిదేవులపల్లి తహశీల్దార్ కార్యాలయానికి 1, దామరచర్ల తహశీల్దార్ కార్యాలయానికి 2, తిరుమలగిరి సాగర్ తహశీల్దార్ కార్యాలయానికి 1, మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయానికి 1 చొప్పున మొత్తం 10 వినతులు అందినట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి పెద్దపీట



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; వార్డుల సమగ్రాభివృద్ధే మున్సిపాలిటి లక్ష్యమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డు భగత్‌సింగ్ నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఇప్పటి వరకు సూర్యాపేటలో 1000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట అభివృద్ధికి రూ.100కోట్ల నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షఫీఉల్లా, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, నాయకులు రేగటి సైదులు, రాజేష్, వీరయ్య, మల్సూర్, కుంచం రాజు, సైదులు, కృష్ణ, జానీ, సైదాచారి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోలీస్ క్రీడలకు జిల్లా మహిళా పోలీస్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; వరంగల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు గత వారం జరిగిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఐదవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో సూర్యాపేట జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ చూపారు. పోలీస్ జోన్ 5 తరపున వివిధ క్రీడా పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన జిల్లా పోలీస్ క్రీడాకారులు మహిళల వాలీబాల్‌లో ప్రథమ బహుమతి, మహిళా కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించడంలో కీలకపాత్ర పోషించారు. సోమవారం క్రీడాకారులు జిల్లా ఎస్పి కె. నరసింహ ను మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పి వారిని అభినందించి మాట్లాడారు. క్రీడానైపుణ్యం, సమన్వయం, పట్టుదలతో జోన్5 జట్టు పోటీల్లో బహుమతి సాధించడంతోపాటు, కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు ఆల్‌ఇండియా పోలీస్ డ్యూటీ స్పోర్ట్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున జట్టుకు ఎంపిక కావడంపట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అడ్మిన్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ జానయ్య, కబడ్డీ టీం కోచ్ ఎస్ఐ రామచందర్ గౌడ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, వాలీబాల్ టీం కోచ్ కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.





అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; అర్హులందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులయిన గిరి నాగమ్మ, లింగంపల్లి అంజమ్మ, గిరి వెంకటయ్య, శివార్ల పెద్దయ్య తదితర లబ్దిదారులు ఆయన సర్పంచ్ ఆది రాల సుమలతతో కలిసి ఇండ్లలో దీపాలు వెలిగించి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకా ర్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, ఉప సర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, వార్డు సభ్యులు బొడ్డుపల్లి నిరం జన్, జహంగీర్, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పాచిల్ల గ్రామ శాలివాహన సంఘం నూతన కమిటి ఎన్నిక సోమవారం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎలగందుల పెద్దస్వామి, ఎలగం దుల వీరస్వామి, అధ్యక్షులుగా ఎలగందుల పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎలగందుల పుల్లయ్య, మల్లయ్య, భాస్కర్, ప్రధాన కార్యదర్శులుగా ఎలగందుల స్వామి, కోశాధికారిగా బిక్షమయ్య, కార్యవర్గ సభ్యులుగా ముదగిరి, మహేష్, రఘుపతి, ముదగిరి లను ఎన్నుకు న్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు ఎలగందుల పుల్ల య్య మాట్లాడుతూ శాలివాహనులకు ప్రభుత్వం బ్యాం క్ రుణాలు అందించాలని, 55ఏళ్లు నిండిన వారికి ఫించన్లు అందించాలని, ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధా న్య కల్పించాలని, శాలివాహన భవన నిర్మాణానికి స్థ లాన్ని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి వేడుకలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి, కేశ్య తండా గ్రామాలలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులయిన కూర సుజాత, సంపెంగల పద్మ, సుజాత ఇండ్లలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. లబ్ధిదారులతో కలిసి మండల స్పెషల్ ఆఫీ సర్ విజేందర్‌రెడ్డి, ఎంపిడివో స్వర్ణలత, చిన్నఅడిశర్ల పల్లి సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్, కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజునాయక్‌లు దీపాలు వెలిగించి లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పందుల వెంకట య్యగౌడ్, రమావత్ రాజునాయక్, పంచాయతీ కార్య దర్శి గుండాల వెంకటయ్య, ఉప సర్పంచ్‌లు గడ్డం జ్యోతి, పద్మభీమ్లానాయక్, వార్డు సభ్యులు కూర దేవేం దర్, జాగటి భాస్కర్, హతీరాం, లబ్ధిదారులు తదిత రులు పాల్గొన్నారు.



వెస్ట్రన్ వోకల్ పోటీల్లో సూర్యాపేట ఉద్యోగికి
రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; విధి నిర్వహణతో పాటు కళారంగంలోనూ తన ప్రతిభను చాటుతూ సూర్యాపేట మున్సిపాలిటికి చెందిన ఉద్యోగిని పెండ్లి స్వేచ్ఛ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధిం చింది. ఆల్‌ఇండియా సివిల్ సర్వీసెస్ కల్చరల్ కాంపి టేషన్స్‌లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 30న హైదరాబాద్‌లోని రవీం ద్రభారతిలో నిర్వహించిన వెస్ట్రన్ వోకల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న ఆమె ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయం కల్చరల్ సెక్రెటరీ యామిని కనకతార చేతుల మీదుగా స్వేచ్ఛ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ పరిధిలోని సూర్యాపేట మున్సిపాలిటిలో విధులు నిర్వహిస్తున్న ఆమె ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తి



స్తూనే సంగీత రంగంలోనూ తన ప్రతిభను నిరూపిం చుకోవడం విశేషం. ఈ సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి స్వేచ్ఛను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణతోపా టు కళారంగంలోనూ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/మేళ్లచెరువు: మండల కేంద్రంలో దశా బ్దాలుగా ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్క రించి మౌలిక వసతులు కల్పించాలని సామాజిక కార్యకర్త దామెర్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెయిన్‌రోడ్డుపై దుమ్ము నివారణకు సిసిరోడ్లు, సైడ్ కాలువలు నిర్మించాలని, ప్రమాదాల నివారణకు కూడళ్ల వద్ద రోడ్ల వెడల్పు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30లేదా 50పడకల ఆసుపత్రిగా



ఆప్ గ్రేడ్ చేయడంతో పాటు 108 అంబులెన్స్ అందు బాటులో ఉ ంచాలని, మీషన్ భగీరథ నీటిని కనీసం రెండు రోజులకు ఒకసారైనా సరఫరా చేయాలని, జంక్షన్ వద్ద దెబ్బతిన్న వంతెన స్థానంలో కొత్తది నిర్మించాలని కోరారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి భీమా భరోసా



ప్రజాపక్షం/కోదాడ రూరల్ ; గ్రామ పంచాయితీ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మండలంలోని తొగర్రాయి గ్రామ పంచాయితీ వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంక టయ్య చొరవతో గ్రామ పంచాయితీ సిబ్బందికి పోస్టా ఫీస్ ద్వారా ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్టాఫీస్ అందిస్తున్న ప్రమాద భీమా పథకం కింద కేవలం రూ.750 ప్రీమి యంతో రూ.15లక్షల వరకు ప్రమాద భీమా రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విధి నిర్వ హణలో సిబ్బందికి భద్రత కల్పించడంతోపాటు, ప్రమాదవశాత్తు ఏదైనా అనుకోని ఘటన జరిగితే వారి కుటుంబాలకు ఆర్థికభరోసా అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమరబో యిన ఉమామహేశ్వరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి జి. నరేందర్ రెడ్డి, బిల్ కలెక్టర్ కరుణాకర్, గ్రామ పోస్టుమాస్టర్ చింతల రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్టియన్ పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/నాంపల్లి :మండల కేంద్రంలో సోమ వారం మునుగోడు నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల క్రిస్టి యన్ పాస్టర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.నాంపల్లి మండల అధ్యక్షులుగా కె.హాన్సన్ పాల్ రాజు,ఉపాధ్యక్షులుగా ఎం. పేతురు,ప్రధాన కార్యదర్శిగా కె.గిరి ప్రసాద్,సహాయ కార్యదర్శిగా కె. ఏలియా, కోశాధికారిగా ఎం.ఏలియా,కార్యనిర్వాహక సభ్యులుగా జె. ఏలియా,బి.గిరిబాబు,కొర్నేలి, జాషువా, యాదగిరి,గౌరవ అధ్యక్షులుగా పి.షోలే మోన్,ప్రభుదాస్,గౌరవ సలహాదారులుగా ఎ.జేకర్యా ఎన్నికయ్యారు. మునుగోడు నియోజకవర్గ కమిటీ అధికారికంగా ఆమోదం తెలిపింది.



దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/చివ్వెంల ; మండల కేంద్రంలో కొలు వుదీరిన శ్రీభవాని సమేత జ్ఞానలింగేశ్వర స్వామి దేవాలయంలో చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ సోమ వారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు సుఖసంతో షాలతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండా లని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు వినోదశర్మ పాల్గొన్నారు.



పుల్లారెడ్డి పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

ప్రజాపక్షం/నకిరేకల్: విప్లవోద్యమంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన పోరాట స్ఫూర్తిని కొనసా గించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు.పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమో క్రసీ ఆధ్వర్యంలో సోమవారం చంద్ర పుల్లారెడ్డి 42వ వర్ధంతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్య క్షులు గజ్జి రవి, వేముల శంకర్,కోశాధికారి పుట్ట సత్తయ్య,మామి డోజు వెంకటేశ్వర్లు,బీవీ చారీ, బూరుగు సత్తయ్య, బీరెడ్డి సత్తి రెడ్డి,అంబటి నర్సయ్య,కల్లూరి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండిన వరి పంట పొలాల సందర్శన



ప్రజాపక్షం/నాంపల్లి :మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకిటి ప్రేమీలమ్మ,మహేష్,వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కుమార్ సోమవారం ఎండిపోయిన వరి పంట లను సందర్శించి,పంట నష్టం కింద వరి పంట ఫొటోలు అప్‌లోడ్ చేశారు.సర్పంచ్,ఏఈఓ మాట్లాడుతూ ఎవరైనా రైతులు పంటలు ఎండిపోయి ఉంటే వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేసి నమోదు చేయించుకోగలరన్నారు.కార్యక్రమంలో రైతులు బుచ్చయ్య, కృష్ణయ్య,వెంకటయ్య, నాగరాజు పాల్గొన్నారు.

పల్లె సత్తమ్మ చిత్రపటానికి నివాళులు



ప్రజాపక్షం/చండూరు : మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు,బంగారుగడ్డ మాజీ ఎంపీటీసీ పల్లె వెంకన్న మాతృమూర్తి ఇటీవల కాలంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత సోమవారం బంగారుగడ్డలో పార్టీ నాయకులతో కలిసి మృతురాలు పల్లె సత్తమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పల్లె వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పిం చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకర శివనారి,మండల పార్టీ కార్యదర్శి ఇరిగి నరసింహ,ఇరిగి రాజు,బోయపల్లి సైదులు,బొడ్డు ప్రభాకర్ పాల్గొన్నారు.

కళారూపాలతో అవగాహన

ప్రజాపక్షం/తుంగతుర్తి (మద్దిరాల) ; ఎల్‌నినో విపత్తుపై సాంస్కృ తిక సారధి సూర్యాపేట జిల్లా కళాబృందం కళారూపాల ద్వారా సోమవారం మద్దిరాల మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ప్రజ లకు అవగాహన కల్పించారు. ప్రస్తుత అంచనాల నేపథ్యంలో ప్రజలు, రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. రైతులు స్థానిక వ్యవసాయ శాఖ సూచనలు మేరకు పంటలు సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా వాతావ రణం పరిస్థితులు తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గంట భిక్షపతి, కళాబృందం సభ్యులు గడ్డం ఉదయ్, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్, పాక ఉపేం దర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖాజా యాదవ్

ప్రజాపక్షం/అర్వపల్లి: మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్‌గా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు వల్లాల ఖాజా యాదవ్‌ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా ఖాజా యాదవ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దరూరి యోగా నందా చార్యులు, రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ తదితర కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



జగదీశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముత్యాలు

ప్రజాపక్షం/డిండి; మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఏ గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని డిండి మండల బిఆర్‌ఎస్ పార్టీ యువ నాయకులు, వావిలికోల్ వడ్డెరగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జగదీశ్వర్‌రెడ్డితో ఆత్మీయంగా మాట్లాడి పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఎంఎల్‌సి అభ్యర్థి రాకేష్‌రెడ్డి విజయానికి బిఆర్‌ఎస్ యువత మరింత చురుకుగా పనిచేయాలని పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగదీష్‌రెడ్డి సూచించారు.

ఆరుతడి పంటలపై అవగాహన



ప్రజాపక్షం/చింతలపాలెం : మండలంలోని కిష్టాపురం గ్రామంలో సోమవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ తక్కువ నీటి వసతితో తక్కువ కాల పరిమితితో చేతికి అందే పెసర, మినుము, అలసందలు, బొబ్బెర్లు సాగు చేయాలని రైతులకు సూచించారు. అధిక సాంద్రత పత్తి సాగుపై కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగులో తీసుకోవాల్సిన మెళుకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి భవన్, గ్రామ సర్పంచ్ షేక్ అమీరున్నిదాదాబుడేతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప గుడికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతి



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు ప్రజాపాలనలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపు 200 మంది ప్రతి సంవత్సరం మాలాధారణ స్వీకరించడం జరుగుతుందన్నారు. దేవాలయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని దేవాలయ నిర్మాణానికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. వెంకట్, ఎస్. సతీష్, ఆర్. సునిల్, యం. నగేష్, రజినిబాయిపటేల్, ఉపేంద్ర, ఎస్. వికాస్ పాల్గొన్నారు.

లింగయ్యగౌడ్ మృతికి సంతాపం

ప్రజాపక్షం/నకిరేకల్ : పట్టణానికి కేంద్రానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కొండ యాదయ్యగౌడ్ తండ్రి కొండ పెద్ద లింగయ్యగౌడ్ మృతిచెందగా,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆక్రమణకు గురైన నాలా కాల్వ



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పుర పాలిక పరిధిలోని తోపుగాని చెరువు దిగువన ఉన్న నాలా కాల్వను కొందరు అన్యాక్రాంతం చేస్తూ మూసివేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని స్థానిక గ్రామస్థుడు ఆరె శివకుమార్ మండిపడ్డారు. నాలాను ఆక్రమించి మూసివేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఈ వివాదంపై యాదగిరిగుట్ట సివిల్ కోర్టులో కేసులు నడుస్తున్నాయని, న్యాయ స్థానం నుంచి స్పష్టమైన నోటీసులు కూడా జారీ అయ్యాయని తెలిపారు. అంతేకాకుండా, ఎలాంటి నిర్మాణాలు లేదా పనులు చేపట్టవద్దంటూ పురపాలిక సంఘం (మున్సిపాలిటీ) నుంచి కూడా హెచ్చరిక నోటీసులు అందినా సదరు రియాల్టర్లు ఏమాత్రం లెక్కచేయకుండా అడుగులు ముందుకు వేయడం దారుణమన్నారు. నాలాను పూడ్చివేసే పనులు బహిరంగంగా జరుగుతున్నా, స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు మాత్రం ఇంకా నిద్రమత్తు వీడడం లేదని ఆయన తీవ్రస్థితిలో ధ్వజమెత్తారు. తోపుగాని చెరువు దిగువన జరుగుతున్న నాలా మూసివేత పనులను తక్షణమే అడ్డుకోవాలని. ఇప్పటికే మూసివేసిన ప్రాంతాన్ని పునరుద్ధరించి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలి. కోర్టు ఉత్తర్వులను, మున్సిపల్ నిబంధనలను ధిక్కరించి అక్రమ పనులకు పాల్పడిన రియాల్టర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆరె శివకుమార్ తన వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సమ దంత వైద్యశాల డాక్టర్ సమన్నారు. ఆసుపత్రి 11వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం ఎంతో ఖరీదైందని పేద, మధ్య తరగతి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాము ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇది సూర్యాపేటకే పరిమితం కాకుండా నకిరేకల్, నల్లగొండ, మోత్కూర్, తిరుమలగిరి, నూతనకల్, తుంగతుర్తి, నేరేడుచర్ల, హాలియా, మునగాల, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న తమ బ్రాంచీల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 9, 10 తేదీల్లో కూడా సూర్యాపేట పట్టణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పట్టణంలో అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, నవంబర్ 14న పెద్ద గడియారం సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించే అగ్రి ఎక్స్‌పో, కల్చరల్ ఫస్ట్‌లో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పెద్ద గడియారం సెంటర్‌లో కల్చరల్ ఫస్ట్ నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న వేదికలను వారు పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు, పాటలు, కళారూపాలు,పల్లె సుద్దులు,భజనలు, కోలాటాలు, వేషధారణలు,తెలంగాణా సాయుధ పోరాట నాటకాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున,బండా శ్రీశైలం,పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,పుచ్చకాయల నర్సిరెడ్డి,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్,నలపరాజు సైదులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

ప్రజాపక్షం/మోతె : వికలాంగుల అక్రమ అరెస్టులు సరైందికాదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు జిల్లపల్లి శివకృష్ణ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి వద్దకు తరలివెళ్తున్న వికలాంగులను మోతె పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలు నేటికి ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. వికలాంగుల ఓటు బ్యాంక్‌ను వాడుకొని అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మోసం చేశారన్నారు. ఇప్పటికైనా స్పందించి వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధనమూర్తి, దేవయ్య పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టి కృషి

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు కట్టా సతీష్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా తొగర్రాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ వైపు మరింత మంది ఆకర్షితులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పార్టీలో పనిచేసి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారిలో చాలామంది తిరిగి పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దూపాటి సతీష్, పోతురాజు గోపికృష్ణ, అమరబోయిన నాగేశ్వరరావు, వినోద్, మధు పాల్గొన్నారు.





కూరగాయల సాగులో జాగ్రత్తలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఎల్ నినో వాతావరణ పరిస్థితుల వల్ల కూరగాయల సాగులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులు సూచించారు. సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో రైతు వెంకటరెడ్డి ఉద్యాన పందిరి క్షేత్రంలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులు, కూరగాయల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యాన శాఖ అధికారిణి షేక్ నసీమ, వ్యవసాయ శాఖ అధికారిణి రుషేంద్ర మణిలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోటు వల్ల కూరగాయల పంటలకు కలిగే నష్టాలను రైతులకు వివరించారు. సాగులో నీటి యాజమాన్యం కోసం బిందు సేద్యం, ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అన్ని కులాల్లోని పేదలకు వర్తింపజేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని కులాల్లోని పేదలకు వర్తింపజేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఆయన మాట్లాడారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేవలం అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుకబడిన పేదలకు మాత్రమే పరిమితం చేయడం సామాజిక న్యాయ సూత్రాలకు తీవ్ర విరుద్ధమని మండిపడ్డారు. దేశంలో పేదరికం అనేది ఏ ఒక్క కులానికో లేదా వర్గానికో పరిమితమైన సమస్య కాదని, ప్రతి కులంలోనూ ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అలాంటప్పుడు కేవలం అగ్రవర్ణాల్లోని పేదలకు మాత్రమే ప్రత్యేకంగా 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లోని పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాపక్షం/దేవరకొండ; లయన్స్ క్లబ్ సహస్ర దేవరకొండ యశోద హాస్పిటల్, మలక్‌పేట హైదరాబాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ సహకారంతో ఈనెల 11న బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దేవరకొండలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందని ఈ హెల్త్ క్యాంపులో ముందస్తూ ఆరోగ్య పరీక్షలు ఆరోగ్యకరమైన జీవితానికి రక్షణ కోసం నిర్వహిస్తున్న క్యాంపులో డాక్టర్ల బృందం పాల్గొని షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బిపి, ఇసిజి, 2డిఎకో, బీఎమ్ఐ, కంటి శస్త్రచికిత్స శిబిరం, గుండె వైద్య నిపుణులు, జనరల్ పిజిషియన్, స్త్రీల వ్యాధి నిపుణులు, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు పాల్గొనే ఈ శిబిరంలో ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని రమేష్‌నాయక్ నియోజకవర్గ ప్రజలను సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

కోతుల బెడదతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ పట్టణంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీలు, వీధుల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడడం, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, ఇంటి పరిసరాల్లో వస్తువులను చిందరవందర చేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్లపైకి రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని అన్నారు. కోతుల దాడుల వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసమస్యపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి కోతుల బెడదను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, పట్టణంలోని అన్ని కాలనీల్లో కోతులను నియంత్రించే చర్యలు చేపట్టాలని సూచించారు.



పోలీస్ స్టేషన్ తనిఖీ

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌ను అదనపు పోలీస్ సూపరిండెంట్ లక్ష్మీ నారాయణ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు ముఖ్యమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తులో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించాలనీ, పాత, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలనీ, అన్ని కేసుల దర్యాప్తులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, సక్రమంగా నిర్వహించాలన్నారు. నిర్దేశించిన కాలపరిమితులను ఖచ్చితంగా పాటిస్తూ, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో రామన్నపేట సర్కిల్ సీఐ ఎం.రవి, ఎస్ఐ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

పరామర్శ



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండారపు మల్లేష్ తండ్రి పెంటయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నరసయ్య గౌడ్ గారు సోమవారం పరామర్శించారు. మల్లేష్ గౌడ్ నివాసానికి విచ్చేసిన నాయకులు, దివంగత పెంటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు ఉట్కూర్ అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ భోనగిరి శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, పలుగుల సురేష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ రైస్ మిల్లర్లకు అమ్ముకొని నష్టపోవద్దు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ రైస్ మిల్లర్లకు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పోచంపల్లి,జూలూరు పిఏసిఎస్ చైర్మన్‌లు పాక మల్లేష్ యాదవ్ కళ్లెం రాఘవ రెడ్డిలు రైతులను కోరారు.సోమవారం వారు వైస్ చైర్మన్‌కొట్టం కరుణాకర్ రెడ్డి,సర్పంచ్‌లతో కలిసి జిబ్లక్ పల్లి,దోతిగూడెం, అంతమ్మ గూడెం, దంతూరు,ఇంద్రియాల, కనుముక్కల,మెహర్ నగర్,గౌస్‌కొండ,అబ్దుల్ నగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. జిబ్లక్ పల్లి సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేశం,ఏపిఎం తౌర్యా నాయక్ సర్పంచ్‌లు కర్ణాటి వర లక్ష్మి పాండు,సిలివేరు లక్ష్మ య్య,గోరుకంటి సువర్ణ రవీందర్,ధీరావత్ వెంకటేశ్,కౌన్సిలర్స్ కొండమడుగు ఎల్ల స్వామి పాల్గొన్నారు.



‘రాష్ట్రీయ ఎక్తా దివస్‘ వేడుకలకు సర్పంచ్‌లు



ప్రజాపక్షం /భువనగిరిరూరల్: ఇటీవల గుజరాత్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఎక్తా దివస్) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ వేడుకలకు యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన సర్పంచ్ లకు ప్రత్యేక ఆహ్వానం మేరకు తాజ్ పూర్ గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఎంపికై హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపికైన సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామానికి మేము చేసే సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి మాకు ఈ వేడుకలకు హాజరయ్యే అవకాశం కల్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా. ర్యాకల శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ప్రజాపక్షం/తుర్కపల్లి: తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శివకృష్ణ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

ఘనంగా సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.పట్టణంలోని శివాజీ నగర్ చౌరస్తాలో కేక్ కటింగ్ నిర్వహించి,అనంతరం బాణసంచా కాల్చి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లా పల్లి పరమేష్,ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా సీనియర్ నాయకులు చింతమల్ల వెంకటయ్య, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/అడ్డగూడూరు: మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మ నగోటి జోజి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పూల పల్లి సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలి

ప్రజాపక్షం/నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కొడంగల్ లో ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీఎంకు ఆయన హృదయపూర్వక పుట్టిన రోజు, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో,సంతోషంగా ఉంటూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గ నాయకులు చామల శ్రీనివాస్,లింగాల వెంకన్న,యాస కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొని ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాపక్షం/దేవరకొండ; ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ నల్గొండ జిల్లాకు చెందిన పలువురు ఎంఎల్‌ఏలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





ఇందిరమ్మ ఇంట.. వెలుగుల పం ట

ప్రజాపక్షం/నకిరేకల్ : ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు విరజిమ్మాయి. పండుగ వేళ లబ్ధిదారుల ఇళ్లలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోటి రమేష్,గ్రామశాఖ అధ్యక్షుడు మలిగిరెడ్డి రంగారెడ్డి, వార్డు సభ్యులు జిల్లా నాగయ్య, చింతమల్ల సైదమ్మ నాగయ్య,సంద్ర సంతోష్, గంగుల వెంకటమ్మ వీరయ్య,రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మర్రిగూడ :మండలంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం రాజపేట తండా, కొండూరు గ్రామ పంచాయతీల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాల్లో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాపక్షం/హాలియా: ఇందిరమ్మ ఇళ్ల దీపావళి సంబరాలను హాలియా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కన్నుల పండువగా నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీలో ఆదివారం దీపావళి పండుగ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తో కలిసి దీపాలు వెలిగించి పండుగ ఉత్సవాలను చేపట్టారు.

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లతో పేదవారికి కల సాకారమైన వేళ నూతన గృహప్రవేశాలతో దీపావళి సందడి ప్రతీ ఇంట్లో నెలకొందని పోచంపల్లి పిఏసిఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని మెహనర్ నగర్ గ్రామంలో ఆయన ఆగ్రామ సర్పంచ్ సిల్వేరు లక్ష్మ య్యతో కలిసి సోమవారం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి బాణసంచాలు కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.

కార్మికుల సేవలు వెలకట్టలేనివి



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొత్త గూడెం గ్రామంలోనీ గ్రామపంచాయతీ సిబ్బందికి బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నరసింహ శాలువాతో సన్మానం చేసి యూనిఫామ్ వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు అంటే కేవలం మన ఇళ్లలో వెలుగులు నింపుకోవడం కాదు కానీ, మన చుట్టూ ఉన్న సమాజంలో నిత్యం శ్రమిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గణం శివశంకర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు రాచకొండ లింగస్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగయ్య, బిజెపి పార్టీ నాయకుడు చెరుకు పల్లి సత్తయ్య, కందాల నరసింహ పాల్గొన్నారు.